క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



గర్భగుడికి ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న అర్చకులు

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరాలయంలో ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. విశేష హోమాలు, శాంతి కల్యాణం, సాయంత్రం తిరువీధి నిర్వహించారు.

రూ.11 వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సారవకోట: మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన యజ్జల రామారావుకు ఇటీవలి లివర్‌కు సంబంధించిన ఆపరేషన్ అయింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన అబ్దుల్ కలాం ఫౌండేషన్‌శాఖ సభ్యులు రూ.11 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. ఫౌండేషన్ సభ్యులు నాగమణి, ప్రసన్న, వెంకటేష్, లక్ష్మణ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

నరసన్నపేట: తమ సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్ సత్యనారాయణకు సోమవారం నరసన్నపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రభాకరరావు, జె.రాజారావు, ఆర్.వెంకటరావు, జామి రామచందరరావు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జులై 2023 నుంచి పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని, డీఏ, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈహెచ్‌ఎస్‌పై పూర్తిస్థాయిలో క్యాష్‌లెస్ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



ఎంపీపీ, జెడ్పీటీసీకి వినతిపత్రం అందజేస్తున్న చీడివలస సర్పంచ్ శ్రీరామ్మూర్తి

బూర్జ: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గ్రామాల్లో బోర్లు, బావుల వద్ద మోటార్లు మరమ్మతులకు గురైతే తక్షణమే బాగుచేయాలన్నారు. బావులు, చేతి పంపులు, రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను క్లోరినేషన్ చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీకి చీడివలస సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి వినతిపత్రం అందజేశారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం



చొర్లంగిలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని చొర్లంగి గ్రామంలోని చొర్లంగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా చేపట్టారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

కోదండరామాలయ ప్రతిష్ఠ..

మండలంలోని వాడవలసలో కోదండరామాలయ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం సీతారాముల కల్యాణం నిర్వహించినట్లు గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు.

నిబంధనలు బేఖాతర్!

- అనధికారికంగా మద్యం విక్రయాలు
- పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు
- పట్టించుకోని అధికారులు



రొట్టవలస మద్యం దుకాణానికి ఆనుకొని రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన అనధికార పర్మిట్ రూమ్

సరుబుజ్జిలి: కూటమి ప్రభుత్వం వచ్చాక మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టికొస్తున్నాయి. సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస, సరుబుజ్జిలిలో మొదటి విడతలో రెండు మద్యం షాపులను మంజూరు చేశారు. తదుపరి కల్లుగీత కార్మికుల కోటా కింద ఇటీవలి సరుబుజ్జిలికి మరో దుకాణం కేటాయించారు. సంబంధిత దుకాణదారులు ఇష్టానుసారం మద్యం విక్రయాలు చేపడుతున్నారు.

అనధికార పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు..

రొట్టవలస, రుబుజ్జిలి వైన్ వైపుల సమీపంలో తాత్కాలిక టెంట్లు (అనధికారి పర్మిట్ రూమ్‌లు) ఏర్పాటు చేశారు. వీటిలో రాత్రీ, పగలూ తేడా లేకుండా మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారు.

నిబంధనలు తుంగలోకి..

గుడి, బడి, చర్చి, ప్రధాన రహదారులు, గృహ సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు సమీపంలో వైన్‌షాపులు ఏర్పాటు చేయకూడదు. అయినప్పటికీ రొట్టవలస వైన్‌షాపు.. గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్‌కు సమీపంలో ఉంది. సరుబుజ్జిలి వైన్ షాపు.. చర్చి, బ్యాంకు పక్కనే ఉండడం గమనార్హం. మద్యం దుకాణానికి 500 మీటర్ల వరకు కూల్ డ్రింక్స్, గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు విక్రయించకూడదు. వీటిని మద్యం షాపు ఎదుటే పబ్లిక్‌గా విక్రయాలు చేపడుతున్నారు.

ముఖ్యుల పేరుతో వసూలు..

ముఖ్య వ్యక్తుల పేరు చెప్పి సిండికేట్‌లో రారాజుగా ఉన్న ఓ వ్యక్తి వైన్ షాపుల నుంచి ముడుపులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా చేస్తేనే వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతాయని వారిని నమ్మబలికి కలెక్షన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కలెక్షన్ చేసిన డబ్బు ఎవరెవరికి అందుతుందో మిలియన్ డాలర్ల ప్రశ్న.

శాంతిభద్రతలకు విఘాతం..

మండలంలోని 21 పంచాయతీల్లోని 48 గ్రామాల్లో సుమారు 150 బెల్ట్ షాపులు ఉన్నట్లు సమాచారం. వీటికి మద్యం దుకాణాల నిర్వాహకులే నేరుగా సరకు పంపిస్తున్నారు. గ్రామాల్లో మద్యం విక్రయాల వలన మందుబాబుల హంగామాతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ప్రతీరోజు గ్రామాల్లో గొడవలు జరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

అధిక కమీషన్ వచ్చే బ్రాండ్లే విక్రయాలు..

మద్యం షాపు నిర్వాహకులు అధిక శాతం కమీషన్ వచ్చే బ్రాండ్లు మాత్రమే అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. కమీషన్ పెద్దగారాని, ఎక్కువ మంది కొనుగోలు చేసే చీఫ్ లిక్కర్ విక్రయాలకు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని మద్యంప్రియులు వాపోతున్నారు.

సాల్వెన్సీ సర్టిఫికెట్ మంజూరులో అలసత్వం!

- సెలవుపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్
- టీడీపీకి చెందినవారికే వేలంపాట కట్టబెట్టాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశం

ఆమదాలవలస: పట్టణంలో రోజువారి ఆశీలు వసూలు కోసం నిర్వహించే వేలంపాటలో పాల్గొనేందుకు సాల్వెన్సీ సర్టిఫికెట్ ఉండాలి. ఈ సర్టిఫికెట్ మంజూరులో మున్సిపల్ అధికారులు అలసత్వం వహిస్తున్నారు. సాల్‌వెన్సీ సర్టిఫికెట్ ఇవ్వలేనని మున్సిపల్ కమిషనర్ సెలవు పెట్టి వెళ్లిపోయిన ఘటన ఆమదాలవలసలో చోటుచేసుకుంది. ఈ నెల 12వ తేదీన మున్సిపాలిటీలో ఆశీలు వసూలుకు వేలంపాట నిర్వహించారు. ఆ రోజు వేలం పాటకు ముగ్గురు దరఖాస్తుదారులు సాల్వెన్సీ సర్టిఫికెట్లు అందజేశారు. వారిలో టీడీపీకి చెందిన ఒక వ్యక్తికి వేలం పాట కట్టబెట్టాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఆ రోజు సాల్వెన్సీ చెల్లించిన ఓ వ్యక్తి వేలం పాటకు హాజరుకాకపోవడంతో వాయిదా వేశారు.

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న పక్షపాత ధోరణిని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి వాణమ్మ దృష్టికి కొంతమంది తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆమె స్వయంగా తానే మార్కెట్ ఆశీలు వేలంపాటలో పాల్గొనేందుకు సాల్వెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని మున్సిపల్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును మున్సిపల్ కమిషనర్ పి.బాలాజీప్రసాద్‌కు అందజేసేందుకు వాణమ్మ వెళ్లారు. దరఖాస్తును తీసుకోకుండా ఆ రోజు నుంచి ఈ నెల 20వ తేదీ వరకు కమిషనర్ సెలవు పెట్టి వెళ్లిపోయారు.

సాల్వెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన బాధ్యత మున్సిపల్ ఆర్ఐ తమ్మినేని గోవిందరావుపై ఉంది. ఉన్నతాధికారి ఆదేశాలు లేనిదే తాను ఇవ్వలేనని, కమిషనర్ స్టాంప్ వేస్తేనే తాను దరఖాస్తు పరిశీలించి సాల్వెన్సీ సర్టిఫికెట్ అందించగలనని స్పష్టం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి సాల్వెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని తమ్మినేని వాణమ్మ కోరారు.

ఆక్రమణల తొలగింపు



కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

నరసన్నపేట: మేజరు పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులో ఉన్న ఆక్రమణలను సోమవారం తొలగించారు. ఎప్పటి నుంచో ఈ ఆక్రమణలను తొలగించాలనే డిమాండ్ ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కృషితో ఈ రోడ్డును విస్తరించారు. సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. తరువాత వ్యాపారులు ఇష్టానుసారంగా ముందుకు వచ్చారు. ఆర్‌అండ్‌బీ కల్వర్టు పైన నిర్మాణాలు చేపట్టమే కాకుండా రోడ్డును, ఫుట్‌పాత్‌లను కూడా ఆక్రమించారు. వాహనాల పార్కింగ్, తోపుడు బళ్లు రోడ్డుపైనే ఉంటున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో సర్వత్రా నిరసన వ్యక్తమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు రోడ్డు మార్జిన్లలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ తొలగింపులో పక్షపాతం ఉండకూడదని, రోడ్డుకు, ఆర్‌అండ్‌బీ డ్రైనేజీకి మధ్య ఉన్న ఆక్రమణలన్నీ తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఈఓ ద్రాక్షయిని మాట్లాడుతూ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కల్వర్టుకు, రోడ్డుకు మధ్య ఉన్న ఆక్రమణలన్నీ తొలగిస్తామన్నారు. దీనికి వ్యాపారులు సహకరించాలని కోరారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అప్పన్న

కొత్తూరు: గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25 తేదీన కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న కోరారు.

మండలంలోని గొట్టిపల్లిలో ఆదివాసీ చైతన్య యాత్రను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీలు, పాఠశాలలు పూర్తిస్థాయిలో లేవన్నారు. మంచినీటి సౌకర్యం లేక చెలమల నీరు తాగి రోగాల బారిన పడుతున్నారన్నారు. పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక అత్యవసర సమయంలో వైద్యం అందడం లేదన్నారు. గిరిజనుల భూములు ఆక్రమణలకు గురైనప్పటికీ అధికారులు పట్టించుకోడవం లేదన్నారు. గిరిజన నాయకులు శివ, ధర్మారావు, దుర్గారావు, రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిర్ల ప్రసాదరావు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకేచోట ఉండాలి



మాట్లాడుతున్న ఆర్వో లావణ్య

నరసన్నపేట: ఒకే పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఉండాలే చూడాలని నరసన్నపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.లావణ్యను పలు రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక అధికారులు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆర్ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం భార్యాభర్తల ఓట్లు కూడా వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నాయని, వీటిని సరిచేయాలని వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేనకు చెందిన నాయకులు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుందన్నారు. ఈ సమస్య నరసన్నపేటలోనే అధికంగా ఉందన్నారు. ఇప్పటికే ఇటువంటి సమస్యలు సరిచేశామని, మిగిలినవి కూడా గుర్తించి త్వరలోనే సరిచేస్తామని ఆర్ఓ హామీ ఇచ్చారు. గ్రామాల్లో లేనివారు.. పూర్తిగా మైగ్రేట్ అయిన వారిపేర్లు కూడా ఓటర్ల జాబితాలో ఉన్నాయని, వీటిని తొలగించాలని రాజకీయ పార్టీల నాయకులు కోరారు. ఇది అంత సులభం కాదని, ఓటర్లు కోరుకుంటేనే అలా తొలగించడం సులువు అవుతుందని, మనకు మనం తొలగించడానికి అనేక నిబంధనలు అడ్డు వస్తాయని ఆర్వో తెలిపారు. ఇటువంటి పేర్లు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ, డీటీ శరత్, మాజీ జెడ్పీటీసీ చింతు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఒకే పరీక్ష కేంద్రం కేటాయింపుపై ఆరా..

ఆమదాలవలస: పట్టణంలోని గేటు మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని టెన్త్ పరీక్ష కేంద్రాన్ని పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు మస్తానయ్య సోమవారం తనిఖీ చేశారు. ఈ పరీక్ష కేంద్రానికి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందని 46 మంది విద్యార్థులకు కేటాయించారు. ఇదే విషయమై రెండు రోజులుగా పత్రికల్లో వార్తలు రావడంతో ఈ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించినట్లు మస్తానయ్య తెలిపారు. ఒకే పాఠశాలకు చెందిన మొత్తం విద్యార్థులకు.. ఒకే కేంద్రం కేటాయించడం ఎలా సాధ్యమైందని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ వాగ్దేవి ఈ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

లారీ బోల్తా



ఘటనా స్థలంలో ఉన్న లారీ

హిరమండలం: మండలంలోని శుభలయ వద్ద సోమవారం లారీ బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం వైపు వెళ్తున్న లారీ.. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

పాతపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ విశ్రాంత ఉద్యోగుల పాతపట్నం తాలుకా సంఘం అధ్యక్షుడు పి.ఎస్.దాసునాయుడు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్‌కు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. సంఘం సెక్రటరీ జె.మృత్యుంజయరావు, కోశాధికారి ఆర్.నారాయణమూర్తి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఆనందరావు, పి.మోహన్‌రావు, సింహాచలం, వెంకటేశ్వరరావు, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా ఆలయ వార్షికోత్సవం



షిర్డీసాయి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న సూర్యనారాయణ దంపతులు

కొత్తూరు: మండలంలోని గులివిందలపేటలో గల షిర్డీ సాయి ఆలయ ఐదో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, యశోదమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని కాశీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి కల్యాణాన్ని పలువురు దంపతులతో ఆలయ ప్రధాన అర్చకుడు చేయించారు. ఈ కార్యక్రమాల్లో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు

ఆమదాలవలస: ఎన్‌పీఎస్ (నేషనల్ పెన్షన్ స్కీమ్)ను రద్దుచేసి, పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ శ్రీకాకుళం రోడ్డు(ఆమదాలవలస) నౌపాడ బ్రాంచ్ ఇన్‌చార్జి మెట్ట అనిల్‌చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ ఏడీఈఎన్ కార్యాలయం ఎదుట ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఎస్.దంతేశ్వరరావు, బి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం.రాఘవయ్య ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అనిల్‌చంద్ర తెలిపారు. కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. ఉద్యోగోన్నతి సకాలంలో కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని డివిజనల్ రైల్వే మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీకాకుళం నౌపడ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటకు చీరలే రక్షణ



వాణిజ్య పంటల్లో ప్రధాన పంటగా చెప్పుకునే మొక్కజొన్నను మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేస్తున్నారు. పశువులు, మేకలు, గొర్రెలతోపాటు అడవి పందుల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామం సమీపంలో పంటకు రక్షణగా పాత చీరలను కట్టి పంటను ఇలా కాపాడుకుంటున్నారు. - ఎల్.ఎన్.పేట

బాగుచేసేదెప్పుడు?



ఈ చిత్రం కొత్తూరు మండలంలోని అలికాం–బత్తిలి రహదారిలోని మెట్టూరు సమీపంలోనిది. మూడు నెలల క్రితం మరమ్మతులు పట్టేందుకు తవ్వేసి వదిలేశారు. ఈ ప్రాంతంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాని ప్రయాణికులు కోరుతున్నారు. - కొత్తూరు

కల్యాణం.. కమనీయం



కొత్తూరు మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ 27 వార్షికోత్సవం సందర్భంగా సోమవారం గోవిందుని కల్యాణాన్ని ప్రధాన అర్చకుడు చామర్తి కృష్ణమాచార్యులు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గుడ్ల కృష్ణారావు దంపతులతోపాటు పలువురు దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లోతుగెడ్డ తాతబాబు, టీటీడీ ఆధ్యాత్మిక మండలి మండల కన్వీనర్ పాగిరి రవి, భక్తులు పాల్గొన్నారు. - కొత్తూరు

మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి



విజయవాడలో ధర్నా చేస్తున్న జిల్లాకు చెందిన ఆదివాసీలు

సారవకోట: మెళియాపుట్టి కేంద్రంగా శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో ధర్నా నిర్వహించారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో సీతంపేటలో ఐటీడీఏ ఉండేదన్నారు. జిల్లాల పునర్ విభజన తరువాత శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏను మెళియాపుట్టి మండలంలో ఏర్పాటు చేయాలని, దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బోయి, వాల్మీకులను, శ్రీకాకుళం జిల్లాలోని వడ్డి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ భార్గవికి వినతిపత్రం అందించారు. సీపీఎంఎల్ న్యూ డెమక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు, కె.కల్యాణ్ కృష్ణ, కె.పోలారి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం సభ్యులు మన్మధరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల జాబితా సిద్ధం చేయాలి

జలుమూరు: అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసేందుకు జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓ కె.అప్పలనాయుడు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా కొత్తగా 1939 ఇళ్లు మంజూరయ్యాయని, అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. గతంలో ఇళ్లు మంజూరై పనులు ప్రారంభం కాని వాటికి అదనంగా రూ.50 వేలు అందజేస్తామన్నారు. రూఫ్ లెవల్ వరకు సుమారు 346 ఇళ్లు ఉన్నాయన్నారు. ఈఓపీఆర్డీ ఉమామహేశ్వరరావు, ఏఈ గోపాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

టెన్త్ పరీక్షలు ప్రారంభం



పాతపట్నం: అంబేడ్కర్ గురుకులంలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు



బూర్జ: బూర్జ జెడ్పీ హెచ్‌ఎస్ వద్ద పదో తరగతి విద్యార్థులు

సరుబుజ్జిలి: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. కొత్తకోట, సరుబుజ్జిలి పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు పరీక్షకు 359 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓలు తెలిపారు.

సారవకోట: మండలంలోని సారవకోట పరీక్ష కేంద్రంలో 301 మంది విద్యార్థులకు 299 మంది, బుడితి పరీక్ష కేంద్రంలో 177 మందికి 169 మంది హాజరైనట్లు ఎంఈఓ ఎం.వి.రమణ తెలిపారు.

బూర్జ: బూర్జ జెడ్పీ హైస్కూల్‌లో 95 మంది విద్యార్థులకు 94 మంది విద్యార్థులు హాజరయ్యారు. కొల్లివలస బీ.ఆర్.అంబేడ్కర్ గురుకులం విద్యాలయంలో 153 మందికి 153 మంది, ఓ.వి.పేట జెడ్పీ హైస్కూల్‌లో 218 మందికి 217 మంది హాజరైనట్లు ఎంఈఓలు ఎన్.శ్యామసుందరరావు, బి.ధనుంజయరావు తెలిపారు.

ఆమదాలవలస రూరల్: సెయింటాన్స్‌లో 222 మందికి పూర్తి స్థాయిలో హాజరయ్యారని ఎంఈఓ జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 123 మందికి 123 మంది, లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 236 మందికి 235 మంది, ఎ.వి.ఎస్ పబ్లిక్ స్కూల్‌లో 238 మందికి 238 మంది, ఆమదాలవలస గేట్ మున్సిపాల్ ఉన్నత పాఠశాలలో 129 మందికి 128 మంది, తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 112 మందికి 112 మంది హాజరయ్యారు.

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హోలీక్రాస్ ఉన్నత పాఠశాల, నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 740 మంది విద్యార్థులకు 738 మంది హాజరయ్యారు.

పాతపట్నం: మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో (బ్రిడ్జి) రెండు సెంటర్లలో, ప్రభుత్వ మోడల్ స్కూల్, తెంబూరు, పెద్దసీది, కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1,170 మంది విద్యార్థులు హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈవో–2 తిరుమలరావు తెలిపారు.

పొందూరు: పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 294 మంది, ఏపీ మోడల్ స్కూల్‌లో 286 మంది, కింతలిలో 166 మంది, తాడివలసలో 58 మంది పరీక్షలు రాశారు. పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూమ్ నెంబర్ 10లో ఫ్యాన్లు లేకపోవడంతో మూడు గంటలపాటు ఉక్కబోతతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. మరికొన్ని పాఠశాలల్లోనూ సరిపడా ఫాన్లు లేవు. చైల్డ్‌రైట్స్ కమిషన్ సభ్యుడు గొండు సీతారామ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

హిరమండలం: మండలంలో 268 మందికి 266 మంది విద్యార్థులు పరీక్షలు రాశాన్నారు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ రాంబాబు పరిశీలించారు.

జలుమూరు: మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో 675 మంది పరీక్షలు రాశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈఓ బి.మాధవరావు తెలిపారు.